విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 17 మే 2025 8 పేజీలు

ఘనంగా తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-ఒంగోలు :
ఒంగోలు అసెంబ్లీ పరిధిలో ఎన్డీయే కూటమి ఆధ్వర్యములో పెద్ద యెత్తున ప్రకాశం భవనం దగ్గర నుండి మువ్వన్నెల జెండాలతో భారత్ మాతా కీ జై నినాదాలతో తిరంగా ర్యాలీ "ఆపరేషన్ సిందూర్ "దేశ భద్రతలో ప్రజల భాగస్వామ్యం సందేశముతో ర్యాలీ నిర్వహించారు. దేశాన్ని ఉగ్రవాదుల బారి నుండి రక్షించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ గతనెల 22వ తేదీన కాశ్మీర్ లోని పేహాల్గాంలో ఉగ్ర వాదులు 26మందిని దారుణంగా చంపారని. దీనికి ప్రతీకారంగా మన సైనికులు పాకిస్దాన్‌పై దాడి చేసి తీవ్ర వాద శిబిరాలను ధ్వంసం చేసి అనేక మంది ఉగ్ర వాదులను ఏరి వేయటం జరిగిందని తెలిపారు. మన జవాన్లకు సంఘీభావంగా కూటమి పార్టీల తరపున ఇంత పెద్ద ఎత్తున ర్యాలీ లో పాల్గొన్నారని తెలిపారు .బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ మాట్లాడుతూ గత నెలలో పేహాల్గం లో 26 మంది నీ వాళ్ళ భర్తల ముందే

మిగతా 2 లో ...

పొంగిపొర్లుతున్న వాగులు

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో వేకువజాము నుంచి ఉరుములు పిడుగులతో కూడిన వర్షం కురిసింది. రాష్ట్రంలో అత్యధికంగా యద్దనపూడి మండలంలో 128 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. యద్దనపూడి, వింజనంపాడు మధ్య వాగు , పోలూరు గ్రామం వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి . యద్దనపూడి, చిలుకూరు వారి పాలెం, వింజనంపాడు, పోలూరు, గ్రామాల మధ్య రాకపోకలు అంతరాయం ఏర్పడింది. పోలూరు, యద్దనపూడి, గ్రామాల వద్ద వాగు బ్రిడ్జిపై ఐదు అడుగుల మేర ప్రవహించింది. పంట పొలాలు నీటి మునిగాయి. ఎస్సై రత్నకుమారి ఆయా గ్రామాల, వాగులు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- విశాలాంధ్ర, యద్దనపూడి :

పటిష్టంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు :
జిల్లాలో ఈనెల 17న మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఈఓఆర్డీలు, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి హౌసింగ్ పురోగతి, జిఎస్డబ్ల్యుఎస్, త్రాగునీటి సరఫరా, ఉపాధి హామీ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలు, ఉపాధి హామీ పథకం పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మూడో శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం బీట్ ద హీట్ కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని

మిగతా 2 లో ...

అకాల వర్షంతో పొగాకు రైతుల ఆందోళన

విశాలాంధ్ర - యద్దనపూడి :
గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న పొగాకు రైతులను ఆకాల వర్షం ఆందోళనకు గురి చేసేంది. ఆరుగాలం కష్టించి ఎండ అనక రేయింబవళ్లు పంట పండిస్తే గిట్టుబాటు ధర లేక పోలాల్లోనే మండేలు వేసుకుని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో వర్షం పొగాకు మండేలు తడిసిపోయాయని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో యద్దనపూడి, గన్నవరం పోలూరు చిలుకూరివారి పాలెం ఇంజనంపాడు , అనంతవరం, తదితర గ్రామాలలో రైతులు పొగాకు సాగును ఎక్కువగా చేశారు.వేకువ జామున అనుకోకుండా అప్పుడప్పుడే కురిసిన భారీ వర్షం పొగాకు రైతులను ఇబ్బందులకు గురిచేసింది. వేగువ జామున ఊహించని విధంగా మూడున్నర గంటలపాటు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పొలాలలో ఉన్న పొగాకు మండేలు, తాడులు తడిచి పోవడంతో రైతులు

మిగతా 2 లో ...

ఖాళీ బిందెలతో రోడ్డెక్కి మహిళల నిరసన

విశాలాంధ్ర - రేపల్లె :
తాగటానికి గుక్కెడు మంచి నీళ్లు ఇవ్వండి అంటూ రేపల్లె పట్టణంలోనీ ఎన్టీఆర్ నగర్ (జగనన్న కాలనీ)లో ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మంచినీరు ఇప్పించండి అంటూ మంచినీళ్ల కోసం ఖాళీ బిందెలతో కలెక్టర్‌ను వేడుకోవడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీవాసులు మాట్లాడుతూ వెయ్యి మంది కొత్తగా ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉంటున్న రేపల్లె జగన్ కాలనీలో బోర్లు పాడైపోవడంతో వేసవిలో మంచినీళ్లు లేకపోవడంతో మున్సిపల్ అధికారులకు నెల రోజుల వ్యవధిలో పలు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవటం లేదని రేపల్లె మునిసిపల్ విభాగంలో వాటర్ సెక్షన్ బాధ్యత చూసే అధికారులు నిర్లక్ష్యంగా, చులకనగా మాట్లాడుతున్నారని వాపోతూ ఖాళీ బిందులతో నిరసన

మిగతా 2 లో ...

ఘనంగా తిరంగా ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

మతం అడిగి దారుణంగా కాల్చి చంపి 26మంది అక్క చెల్లెమ్మలు పసుపు కుంకాలు తుడిచేస్తే 140 కోట్ల భారతీయుల రక్తము ఉడికి పోయిందని, జీవితములో కోలుకోకుండా పాకిస్థాన్‌లోని తీవ్రవాదుల స్థావరాలు ఎయిర్ బేస్‌లను ధ్వంసము చెయ్యటమే కాకుండా తీవ్రవాదులు మొత్తాన్ని హతమార్చారన్నారు. ఎక్కువగా మాట్లాడితే పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల ఇళ్లలోకి వెళ్ళి వెతికి వెతికి వేటాడి చంపుతామని హెచ్చరించారు. వీర జవాన్లు. తక్షణమే పాకిస్థాన్ లోని ఉగ్రవాదులను భారత దేశానికి అప్పగించాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ కు అప్పచెప్పాలని వేరే గత్యంతరం లేదన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు మదన్ మాట్లాడుతూ గత నెలలో పేహాల్గా మ్ లో టూరిస్ట్ లపైన జరిగిన దాడిని టీడీపీ తరపున ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు శివా రెడ్డి.బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమరాసింహ, రాయపాటి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు శివాజీ యాదవ్,నాగేశ్వరరావు, బొద్దులూరి ఆంజనేయులు, విజయలక్ష్మి, తెలుగు దేశం పార్టీ నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు దండు శ్రీనివాసరావు, మోజే, వీరబ్రహ్మేచరీ, కాటా రాధాకృష్ణమూర్తి, కొఠారి సుధాకర్ యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో పొగాకు రైతుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక గ్రామాలలో రైతుల వద్ద అమ్ముడు పోక మండెలలోనే నిల్వ చేశారు. ఉదయాన్నే మండేలు చూసుకొని లబోదిబోమన్నారు. చెక్కులు కట్టి తడిచిపోయిన పొగాకును కూలీల సాయంతో బాగు చేస్తున్నారు ముల్లెనట్టు మీద తట్టుకాయ పడ్డట్టు ఇదొక అదన ఖర్చు అని రైతుల ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పొగాకు రైతుల బాధలు గమనించి రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసేలా చూడాలని రైతులు కోరుచున్నారు.ప్రభుత్వం ఆదుకోకుంటే ఆత్యహత్యలే శరణ్యం అని రైతులు వాపోతున్నారు.

ఖాళీ బిందెలతో రోడ్డెక్కి మహిళల నిరసన

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు, కనీసం జిల్లా కలెక్టర్ ఈ నిరసన ద్వారా స్పందించి త్రాగటానికి మంచినీళ్లు అందించాలని,ఇప్పటికే జిల్లాలో నివసిస్తున్న ప్రజలందరికీ వేసవిలో నీళ్ల సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ చెప్తున్నప్పటికీ రేపల్లె మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి సత్య ప్రసాద్ అనగాని. ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె పట్టణంలోని ప్రజలకు మంచినీళ్లు అందించకపోవడం అంటే ప్రభుత్వం ఉన్నట్టా,లేనట్టా కూటమి ప్రభుత్వం నేతలు మాటలు మాత్రం ఘనంగా చెప్తూ ప్రతి వారము మరియు ప్రతి అధికార పార్టీ ఆఫీసులోనూ సమస్యలు చెప్పుకొండంటూ గ్రీవెన్స్ నిర్వహిస్తూ సమస్యల మీద వేడుకుంటున్నప్పటికీ పరిష్కారం చేయకపోవడం దారుణ అని అన్నారు, అధికారులు వెంటనే జగన్ కాలనీలో పాడైన బోర్లను బాగుచేసి తక్షణం మంచినీళ్లు అందించాలని కనీసం ప్రతిరోజు ఉదయం రెండు ట్యాంకర్లు, సాయంత్రం రెండు ట్యాంకర్ల ద్వారా తాగే నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. వెలగని లైట్లు స్థానంలో కొత్తలైట్లు వేస్తామని చెప్పినప్పటికీ సగం స్తంభాలు లైట్లు వెలగడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.ఈకార్యక్రమంలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.ఎన్టీఆర్ నగర్ (జగన్ కాలనీ) అభివృద్ధి కమిటీ కన్వీనర్ వీ ధనమ్మ, కమిటీ సభ్యులు మహిళలు, కె.అశ్విరాధాం, కే.నాంచారమ్మ వి.పిచ్చయ్య,గౌసే కే,వీరాంజనేయులు, ఏ.నాగలక్ష్మి పాల్గొన్నారు.

కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - బాపట్ల :

జిల్లాలోని సమగ్ర బాలల పరిరక్షణ పథకం (ఐసీపీఎస్) పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ) నందు కాంట్రాక్టు పద్ధతిపై ఖాళీగా ఉన్న పోస్టు పురుషునిని భర్తీ చేయుటకు, ప్రత్యేక దత్తత సంస్థ (ఎస్ఎఎ) నందు కాంట్రాక్టు లేదా పార్ట్ టైం పద్ధతిపై ఖాళీగా ఉన్న పోస్టులు మహిళను భర్తీ చేయుటకు,సఖి-వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్‌సి) నందు కాంట్రాక్టు పద్ధతిపై ఖాళీగా వున్న పోస్టులకు మహిళలను బర్తీ చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అర్హులైన స్థానిక అభ్యర్ధుల నుండి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత పోస్టులకు సంబంధించి దరఖాస్తు ఫారం, అభ్యర్ధుల విద్యార్హత, వయస్సు, పోస్ట్ రిజర్వేషన్లు https://Bapatla.ap.gov.in ధరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సు ప్రకారం పూర్తి చేసి అన్ని ధ్రువ పత్రాల నకళ్ళను జతచేసి పూరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో బాపట్ల అక్బర్‌పేటలోని బాలసదనం జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ఘనంగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :

బాపట్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ చీల్ రోడ్ సెంటర్ వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ, మాజీ సైనిక సంక్షేమ సంఘం, ప్రజా సంఘాలు, ఇతర పార్టీల నాయకులుఅనంతరం అగ్నివీర్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆర్.డి.ఓ గ్లోరియ మాట్లాడుతూ పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు.పహల్గామ్‌లో 2025 ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పర్యాటకులుపై కాల్పులు జరిపిన ఘటనలో 28 మంది పర్యాటకులు మృతి చెందారు మృతి చెందారని యావత్ భారతదేశం అంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.పహల్గామ్ ఉగ్రదాడిలో తమ భర్తలను కోల్పోయిన మహిళలను, తండ్రులను కోల్పోయిన పిల్లలను చూసి యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురైందన్నారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించిందని సిందూర్ అనేది భారత మహిళల నుదుటన కనిపించే పవిత్ర రేఖగా మాత్రమే కాకుండా, దేశ భద్రతకు అంకితమైన సైనికుల త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ పిఒకే లో ఉన్న ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందన్నారు. ఈ దాడికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం అని వేటాడి పట్టుకొని మట్టిలో కలిపేస్తాం' అని ప్రధాని మోదీ ప్రకటన చేశారన్నారు. ఈ క్రమంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పేరే సిందూర్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మాలో మాకు చిచ్చులు పెట్టాలని చూస్తే సాహించేది లేదన్నారు. భారతీయులు తలుచుకుంటే పాకిస్తాన్‌ని మ్యాప్‌లో లేకుండా చేస్తామని మేమందరం భారతదేశ ముద్దుబిడ్డలం ఎవరైనా దాడి చేస్తే మనందరం కలిసికట్టుగా పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు జయప్రకాష్ నారాయణ రాష్ట్ర మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు, బాపట్ల తాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుడే రాజారావు, వైసీపీ నాయకులు చల్లా రామయ్య, టీడీపీ పార్లమెంట్ నాయకులు పల్లం సరోజిని, అదే వంశీ, ఐనంపూడి షాలెంరాజు, పట్టణ సీఐ రాంబాబు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

సోలార్ పార్కు ఏర్పాటుకు మిశ్రమ స్పందన

విశాలాంధ్ర - సంతమాగులూరు : మా గ్రామంలో మాకు కొద్దిపాటి భూములు ఉన్నాయి. అవే మా జీవనాధారం. సోలార్ పార్కులకు ఇవ్వలేమని మామిళ్లపల్లి గ్రామ రైతులు ముక్తకంఠంతో అధికారులకు తేల్చి చెప్పారు. పునరుత్పాదక ఇంధన తయారీ పరిశ్రమ (రెన్యువల్ ఎనర్జీ మ్యాన్ ఫ్యాక్చరింగ్ జోన్) ఏర్పాటు కోసం స్వచ్ఛంద భూసేకరణకు కుందుర్రు, మామిళ్లపల్లిలో తహశీల్దార్ రవిబాబు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా సోలార్ పార్కుల ఏర్పాటుపై ఆయా గ్రామాల నుంచి రైతుల అభిప్రాయాలను కోరారు. కుందుర్రు రైతులు కొందరు భూములు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. అయితే మామిళ్లపల్లిలో మాత్రం పూర్తి వ్యతిరేకిస్తూ.. అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆర్డీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, డీటీ రాఘవరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పటిష్టంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు, వడదెబ్బ బారినపడివారి కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పక్షులు, పశువుల కోసం నీటితొట్టెలు, నీటి పాత్రల్లో నీళ్లు నింపి అందుబాటులో వుంచా లన్నారు. ఈ కార్యక్రమాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహసీనిర్మాణాలను వేగవంతం చేయాలనీ, మే, 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇంతవరకు 3 వేల 521 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయినవని, మిగిలినవి ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు రూఫ్ లెవెల్ మరియు రూఫ్ లెవెల్ కాస్ట్ లో ఉన్న గృహాల నిర్మాణాలను పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు, వార్డ్ అమినీటి సెక్రెటరీకి లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్‌లు ఇల్లు కట్టుకునే లబ్దిదారులను గుర్తించి వారి గృహ నిర్మాణ స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, త్వరగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తీ చేసేలా సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, అందుకనుగుణంగా పనిచేసి త్వరగా ఇళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ లో వున్న అంశాలను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పిల్లల ఆధార సీడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పటిష్టంగా జరిగేలా మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. వాట్సాప్ గవరెన్స్ సేవలపై రూపొందించిన క్యూ ఆర్ కోడ్ విధానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ప్రజలు ఎక్కడా తాగునీటికి ఇబ్బంది పడరాదని, అందుకనుగుణంగా సురక్షిత త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పుర్తిచేయాలన్నారు. ఈ మాసం చివర నాటికి 1680 ఫారం పాండ్స్ నిర్మాణాలు పూర్తీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తీ చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిపిఓ వెంకట నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఆర్డిఎ పిడి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, పశు సంవర్ధక శాఖ జేడి డా బేబీ రాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓ లు పాల్గొన్నారు.

భూసార పరీక్షల సిఫారసు ప్రకారమే రసాయన ఎరువులు వాడుకోవాలి

విశాలాంధ్ర-కొమరోలు : భూసార పరీక్ష పత్రాలలో వచ్చిన విశ్లేషణ ఆధారంగా సిఫారసు ప్రకారమే రసాయినిక ఎరువులు వాడుకోవాలని గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ అన్నారు. కొమరోలు మండలంలోని రౌతపల్లి గ్రామంలో శుక్రవారం "భూసార పరీక్షలు"పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ "భూసార పరీక్ష ఆవశ్యకతను", దాని వల్ల కలిగే లాభాలు, మట్టి నమూనా సేకరణలో వివిధ దశలు, మట్టి నమూనా సేకరణ లో తప్పనిసరిగా తీసుకోవలిసిన జాగ్రత్తలు, ప్రయోగశాలలో పరీక్ష పంపే విధానం, సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా రైతులకు మేలు చేసే విధంగా పలు అంశాలను చర్చించారు. భూసార పరీక్ష పత్రాల లో వచ్చిన విశ్లేషణ ఆధారంగా సిఫారసు ప్రకారమే రసాయినిక ఎరువులు వాడుకోవాలని, విచక్షణారహితంగా వాడుకోరాదని తెలిపారు. నేల ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా భావి తరాలకు ఆరోగ్యవంతమైన భూములు ఇవ్వవచ్చని తెలిపారు. భూమి ఆరోగ్య పరిరక్షణకు రైతులు రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు, వానపాముల ఎరువులు, పశువుల ఎరువులు వంటి ఎరువులు వాడి సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితేనే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ "పచ్చిరొట్ట పైర్ల సాగు ఆవశ్యకత" గురించి రైతులకు తెలియజేశారు. సాంప్రదాయ సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు లభ్యత తగ్గినందువలన సేంద్రియ కొరతను తీర్చే పచ్చి ఆకు రొట్ట పైర్లు అయిన జీలుగులు, జనుములు, పిల్లిపెసర్లు సాగు చేయవచ్చునని, రసాయనిక ఎరువులను తగ్గించి పచ్చిరొట్టపైర్లు వంటివి సాగు చేసి, పూత దశలో కలియదున్నాలని రైతులకు తెలిపారు. ఈ విధంగా చేయడం వలన నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది అందుబాటు స్థితిలో లేని పోషకాలను మొక్కలకు అందుబాటు లోకి తీసుకువస్తాయని తెలియజేశారు. భూమిలో సేంద్రీయ కార్బనం శాతం పెరుగుతుందని తెలియజేశారు. చౌడు భూములు సారవంతంగా మారుతాయని, నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాలలో 50శాతం రాయితీపై ఈ పచ్చిరొట్ట పైర్ల విత్తనాలను పొందేందుకు నమోదు కార్యక్రమం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి.కొసర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కె. హనుమంత రెడ్డి, ఎంవివి ప్రసాద్ పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

రెండు గ్రామాల్లో ఐదుగురు విక్రేతల అరెస్టు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : త్రిపురాంతకం మండలం మేడపి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. గంజాయి అక్రమ నిల్వలు ఉన్న ముగ్గురి వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. అరెస్టు అయిన ముగ్గురు నిందితుల వద్ద 1450 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పల్లె పోగు సాగరబాబు వద్ద 750 గ్రాములు, మాట చిన్న చెంచయ్య వద్ద 350 గ్రాములు, యుద్ధనపూడి హైజాక్ వద్ద 350 గ్రాముల గంజాయి పొడర్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన 5 మందిపై వేర్వేరుగా కేసులు నమోదు చేసి మార్కాపురం కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో యర్రగొండపాలెం ఎక్సైజ్ పోలీ సుస్టేషన్ సిబ్బంది, ఒంగోలు ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన

విశాలాంధ్ర – తాళ్లూరు : డెంగ్యూ జ్వరంపై అవగాహనతో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం తూర్పుగంగవరంలో పీహెచ్‌సీ సిబ్బందితో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. డెంగ్యూ వ్యాధి రావటానికి గల కారణాలు, వస్తే ఆ వ్యాధి లక్షణాలు, నిర్మూలన, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ ఈ ఓ చంద్రశేఖర్ బాబు, పీహెచ్ఎన్ రమణమ్మ, ఆరోగ్య పాల్గొన్నారు.

వధూవరులకు 'గొట్టిపాటి' శుభాకాంక్షలు

విశాలాంధ్ర – తాళ్లూరు : టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తూము లక్ష్మి రెడ్డి, రమణమ్మ కుమారుడు సుబ్బా రెడ్డి, వెంకట సావిత్రిల వివాహ వేడుకలో దర్శి నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి లక్ష్మి రెడ్డి దంపతులు, బంధు మిత్రులు, టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి, శాగం కొండా రెడ్డి, మానం రమేష్, మేడగం వెంకటేశ్వర రెడ్డి, బొద్దు హనుమా రెడ్డి, ఆవుల ఆదినారాయణ , చందన, కైపు రామ కోటి రెడ్డి, నాగార్జున రెడ్డి, తూము శివ నాగి రెడ్డి, సమర, వెంకట రావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని లక్ష్మి రెడ్డి దంపతులు, మహిళలు చీరె సారె పెట్టి ఘనంగా సన్మానించారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి డిపో మేనేజర్ ఎస్.డి షాయినా బేగం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ఏపీఎస్ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి డిపో మేనేజర్ ఎస్ డి సాయి నా బేగం అన్నారు. స్థానిక బస్టాండ్ లోని ఖాళీ స్థలాన్ని కనిగిరి డిపో మేనేజర్ ఎస్ డి సాయినా బేగం, డీఎంసీ మహేష్ లు శుక్రవారం పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా కనిగిరి డిపో మేనేజర్ మాట్లాడుతూ ఓఎస్ 15 స్కీం ద్వారా 15 సంవత్సరాలు చట్టపరమైన వ్యాపారాలు చేసుకొనుటకు అద్దె ప్రాతిపదికన ఇచ్చుట టెండర్లకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా సరస్వతీ పుష్కరాలు మే 15 వ తేదీ నుండి కనిగిరి డిపో నుండి పుష్కరాలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరును. పుష్కర స్నానాలు, కాళేశ్వరం, రామప్ప దేవాలయాలు, వరంగల్ భద్రకాళి, వేయి స్తంభాల గుడి దర్శించవచ్చును. టికెట్టు ధర :2210 ఉంటుంది. అరుణాచలం వెళ్ళుటకు ప్రతి ప్రతినెల గిరి ప్రదక్షణకు, శివకంచి, విష్ణు కంచి, అరుణాచలం, స్వర్ణ దేవాలయం, తిరుత్తని ఐదు పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చని డిపో మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, షాయిన బేగం, డీఎంసీ మహేష్ సుధాకర్ రావు పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరణపై అవగాహన

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని చింతల మరియు తుమ్మలబయలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు మట్టి నమూనాలు సేకరణ పై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా భూ సారా పరీక్షలు చేపించు కొని, తద్వారా ఎరువుల యాజమాన్యం పాటించాలని, అలాగే సూక్ష్మ పోసకాల యాజమాన్యం పాటించాలని తెలిపారు. అలాగే భూసారా పరీక్ష ఫలితల కార్డులను పంపిణీ చేయడం జరిగింది.ఎఫ్. ఆర్. ఏ.పట్టాలు ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట నమోదు సంఖ్యను నమోదు చేసుకోవాలని, అలాగే అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, సిబ్బంది ప్రసాద్, సిబ్బంది రాజయ్య, కాసేయ్య రైతులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని చింతల లో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి యన్. మధుసూదనరావు ఆదేశాల మేరకు డాక్టర్ ఎం. యగ్నిక్, డాక్టర్ ఏ.శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. నేను,నా ఇంటి పరిసరాల లో దోమలు పెరిగే నీటి నిల్వలను తొలగించుతాను. ఇంటి పరిసరాల ను శుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ఉంటాను. నీరు నిల్వ ఉంచే బాణాలు, డబ్బాలు మొదలైనవన్నీ మూతలు మూసి ఉంచుతాను. దోమ కాటు నుంచి రక్షణకు దోమ తెరలు వాడుతాను. డెంగ్యూ నియంత్రణ లో నా వంతు పాత్ర పోషిస్తాను నని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, సి. హెచ్. ఓ. మంత్రు నాయక్, పి. హెచ్. ఎన్.సూర్యకుమారి, పద్మావతి హెచ్. వి.ఆరోగ్య కార్యకర్త జడ్డు వెంకటేశ్వర రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పోషకాల స్థాయిని బట్టి ఎరువులు వాడుకోవాలి

- దర్శి ఎడీఏ బాలాజీ నాయక్

విశాలాంధ్ర – తాళ్లూరు : భూమిలో పోషకాల స్థాయిని బట్టి ఎరువులు వాడుకోవాలని దర్శి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎడీఏ) బాలాజీ నాయక్ అన్నారు. లక్కవరంలో శుక్రవారం భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు భూసార పరీక్షా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎడీఏ మాట్లాడుతూ భూమి సజీవంగా ఉండాలంటే మంచి పోషకాలతో కూడిన పశువుల ఎరువు, పచ్చి రొట్ట పంటలను సాగు చెయ్యాలని సూచించారు. రైతులకు సంబంధించిన మెట్ట పొలాలలో 20 ఎకరాలకు ఒక నమూనా, మాగాణిలో పది ఎకరాలకు ఒక నమూనా చొప్పున సేకరించి భూ సార పరీక్షలు నిర్వహించినట్లు వ్యవసాయాధికారి ప్రసాద రావు తెలిపారు. విఏఏ వీరాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం

కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : సిసి రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. మండలంలోని పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని పాలేటి గంగ దగ్గర రూ 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రముఖ ప్రసిద్ధిగాంచిన భాగీరథి పాలేటి గంగమ్మ తల్లి ప్రాంగణంలో సిసి రోడ్లను ప్రారంభించడం సంతోష కరమన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటునందించడం జరుగుతుందని తెలిపారు ఉగ్ర వెంట అధికారులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

గంగమ్మ తల్లిని దర్శించుకున్న దద్దాల, బుర్రా

విశాలాంధ్ర-పీసీపల్లి : కనిగిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ దద్దాల నారాయణ్ యాదవ్ కనిగిరి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పాలేటి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కాటమరాజు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గంగసాని హుస్సేన్ రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : సిఎస్ పురం మండలం బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామములో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంను పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఆలయంలో ప్రతిష్టించే నూతన విగ్రహాలకు హుస్సేన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయమును సందర్శించిన వైసీపీ నాయకులను ఆలయ కమిటీ సత్కరించింది. వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు ఎలిక అచ్చయ్య, మిత్తికాల బాలకృష్ణసర్పంచ్ బొట్ల చిరంజీవి, గోగుల బాలయ్య, ఎలియేజర్ తదితరులు పాల్గొన్నారు.

టీ5 కాలువకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : టీ5 కాలువకు సర్వే నిర్వహించి, నిధులు కేటాయించి పనులు చేపట్టాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య అన్నారు. శుక్రవారం మల్లాపాలెం గ్రామంలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో తీగలేరు కాలువ కోసం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన టీ5 కాలువ అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. టీ5 కాలువ పూర్తయితే పుల్లలచెరువు మండలంలోని 44 గ్రామాలకు త్రాగు, సాగునీరు అందుతే రైతాంగం సస్యశ్యామలంగా జీవనం గడుపుతారని అన్నారు. టీ5 కాలువ కింద 11,700 ఎకరాలకు సాగునీరు అందుతాయని తెలిపారు. టీ5 కాలువకు నిధులు కేటాయించి పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి త్రాగు సాగునీరు అందించాలని కోరారు. అలాగే కోట్ల రూపాయల ఖర్చుతో గ్రామాలలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. టి ఫై కాలువ పూర్తయితే ఉమ్మడివరం దగ్గర ఉన్న ట్యాంకుకు నీరును నింపితే 45 గ్రామాలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నిధులు కేటాయించి టీ5 కాలువను పూర్తి చేయకపోతే రైతాంగం అనేక తీవ్రమైన ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తీగలేరు సాధన సమితి కార్యదర్శి జి.గురునాధం మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాం పుల్లలచెరువు మండలం కరువు కాటకాలతో వ్యవసాయం చేయలేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తీగలేరు వచ్చినట్లయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బాణాల రామయ్య, కుందూరి కోటిరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, శనగ సుబ్బారెడ్డి, మార్తాల నాగిరెడ్డి, నారు కొండారెడ్డి, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : డెంగీ జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్సి వైద్యాధికారి జంగా వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని ముండ్లమూరు ,మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన వీధుల్లో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాల్లో ఎక్కువగా రోజులు నీరు నిల్వ ఉంచుకోవడం, ఇంటి పరిసరాల్లో తాగి పడవేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, నీటి తొట్టెల్లో వర్షపు నీరు నిల్వ చేరడం వల్ల దోమల వృద్ధి చెందుతాయన్నారు. మంచినీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో డెంగీ దోమలు పెరిగి వ్యాప్తి చెందుతాయి అన్నారు. ఇంటి ముందు మురుగు కుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. గ్రామాల్లో మురుగు నిలవలను గుర్తించి ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సాధారణంగా వర్షాలు పడే సమయంలో దోమ లు ప్రభలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ సమయంలో దోమతెరలు వాడితే దోమల బెడద నుండి కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పి నారాయణ రావు, డి వెంకటరావు, హెచ్ ఇ కె ఏ రాజు, శారద, సూపర్వైజర్ పి సుబ్బారావు, సిహెచ్ నాగేశ్వరరావు, స్టాఫ్ నర్స్ కే మాధవి, పి నాగార్జున, కె యుగంధర్, కే సుబ్బమ్మ, కే ఆనంద్, వై ప్రభుదాసు, కె ఎస్ దయమ్మ, ఆర్ స్మైలీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చేతుల్లో ప్రభుత్వ సేవలు

ఎంపీడీవోఎల్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు మనమిత్ర క్యూఆర్ కోడ్ బోర్డులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇంటింటికీ 'మనమిత్ర' కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి అమలు చేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. వాట్సప్ గవర్నెన్స్ ను సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు. ప్రతి పౌరుడి ఫోన్లో 95523-00009 నంబర్ను సచివాలయ సిబ్బంది సేవ్ చేయనున్నారు. జిల్లా కలెక్టర్ లకు పర్యవేక్షణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ప్రజలకు అవగాహన పెంచేలా ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశాన్ని విడుదల చేసింది. తద్వారా ప్రతి ఒక్కరూ వాట్సప్ గవర్నెన్స్ ఉపయోగించుకునేలా ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ ఏర్పాట్లను పూర్తి చేసిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

'రియాజ్'కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ చైర్మన్గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ నియమితులయ్యారు. గురువారం ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజుతో కలిసి పామూరు మండల జనసేన అధ్యక్షులు దర్శి ఏడుకొండలు మర్యాదపూర్వకముగా రియాజును కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈదర అంకమ్మ తల్లి వార్షికోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఈదర అంకమ్మ తల్లి 169వ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈదర అంకమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చడంలో భక్తుల కొంగుబంగారంగా పేరు గావించింది. ఈ సందర్భంగా మండలంలోని రమణారెడ్డి పాలెం, బొప్పుడి వారి పాలెం, వేముల, వేముల బండ, అయోధ్య నగర్, భీమవరం, పూరిమెట్ల, ఉమామహేశ్వరపురం గ్రామాలతోపాటు, పల్నాడు, బాపట్ల జిల్లా లోని పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఆలయ ఆవరణలో అమ్మవారికి పొంగళ్ళు పొంగించి నైవేద్యం సమర్పించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ ఇష్టమైన దేవతకు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఊయల ఊపుతూ సంతానం లేని వారికి సంతానం కలుగుతుందనే నమ్మకం ఉంది. దీంతో గతంలో కోరిన కోరికలు నెరవేరిన భక్తులుఅమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఆలయపూజారి సత్యనారాయణ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ వారు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తిరునాల సందర్భంగా బొప్పుడి వారి పాలెం, భీమవరం గ్రామస్తులు రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. ఈదర గ్రామం సమస్యాత్మక గ్రామం కావడంతో ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

కొప్పుకొండను తొలిచేశారు..

- ఆక్రమణలను అడ్డుకోని రెవెన్యూ సిబ్బంది
- పొలాలుగా మారిన కొండ ప్రాంతం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పరంపర కొనసాగుతోంది. యర్రగొండపాలెం చుట్టుపక్కల ఎక్కడ చూసినా ఆక్రమణలు కనిపిస్తున్నాయి. ఈ కోవలో ఇటీవల కొప్పుకొండ, తిరుమలగిరి కాలనీ, కొండా రెడ్డి కాలనీలు చేరాయి. ప్రాంతంలో ఖాళీగా ప్రభుత్వ స్థలాలు అక్రమార్కులు యథేచ్ఛగా ఆక్రమించేసుకుంటున్నారు. ఒక్కొక్కరూ ఆర ఎకరా చొప్పున కొండను ఆక్రమించి చదును చేసి స్థలాలుగా మార్చుకుంటున్నారు.

పెరిగిన డిమాండ్ : 539-8, 539-1 సర్వే నంబర్లలో ఈ ఆక్రమణ పరంపర కొనసాగుతోంది. రోడ్డు పక్కనే ఉన్న ఈ స్థలాలకు మంచి డిమాండ్ రావడంతో రేట్లు రూ. లక్షల్లో పలుకుతున్నాయి. 20 ఏళ్ల కిందట ఇక్కడ కొద్ది మంది పేదలకు పట్టాలు మంజూరు చేశారు. వారిలో పది మంది గిరిజనులున్నారు. మరో 20 మంది దివ్యాంగులకు పట్టాలు ఇచ్చారు. ఆక్రమణ దారులు వీరిని అడ్డం పెట్టుకుని ఇక్కడ ఉన్న ఖాళీ స్థలాలను ఆక్రమిస్తున్నారు. కళ్ల ముందు ఆక్రమణలు కనిపిస్తున్నా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారింది.

ప్రణాళిక ప్రకారం : కొప్పుకొండ చుట్టూ రూ.లక్షల్లో విలువైన ప్రభుత్వ భూములున్నాయి. కొండ పైన వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. ఈ కొండను అక్రమార్కులు తొలిచేస్తున్నారు. చదువును చేస్తున్నారు. జేసీబీతో రాళ్లు రప్పలను తొలగించి పొలాలుగా మారుస్తూ ఇది మా హద్దు అని వారికి వారే రాళ్లు పాతుకుంటున్నారు. ప్రణాళిక ప్రకారం ఆక్రమణకు పాల్పడుతున్నారు. ముందుగా కొంతమంది మహిళలను స్థలాలవద్దకు పంపి, జేసీబీతో చదువును చేస్తుంటారు. ఎవరైనా ప్రశ్నిస్తే వచ్చిన మహిళలు గొడవకు దిగుతారు. ఈ విధంగా ఒక వైకాపా చెందిన గిరిజన నాయకుడు ఎక్కువ స్థలాలను ఆక్రమించి అమ్మేసుకున్నట్లు ఆరోపణ ఉన్నాయి. ఇన్ని తెలిసినా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంస్థానిక ప్రాథమిక వైద్యశాల నుండి శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా పలువురు మాట్లాడుతూ నివాస ప్రాంతంలోని ఇంటి పరిసరాలలో నీటి నిలువ లేకుండా చూడాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకునే పాత్రలు తొట్టి మరియు ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, రోడ్లకు ఇరువైపులు ఉన్న సైడ్ కాలువలలో చెత్త వేయకుండా, మురుగునీరు సాఫీగా వెళ్లేటట్టు చూడాలని, దోమల కొట్టకుండా ఇంటి కిటికీలకు, తలుపులకు జాలి ఏర్పాటు చేయాలని, దోమ కాటుకు గురికాకుండా శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులను వాడాలని, అలాగే రాత్రి సమయంలో ఇండ్ల బయట నిద్రపోయేవాళ్లు దోమతెరలు వాడాలని, ఇళ్లల్లో దోమల నివారణ మందులు చెల్లించాలని, డెంగ్యూ జ్వరము అకస్మాత్తుగా వచ్చే ఎముకలు, కండరములు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము డెంగ్యూ వైరస్ వలన వస్తుంది. ఏ డి ఎస్ దోమల ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుంది, కళ్ళల్లో నొప్పి, శరీరంపై చిన్నపాటి దుద్దర్లు డెంగ్యూ జ్వరము లక్షణాలు. కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే మనము డెంగ్యూ జ్వరం రాకుండా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య కృష్ణ, సి హెచ్ ఓ సుబ్బారావు, సూపర్వైజర్లు సురేష్, సుజాత, శ్రీనివాసులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని ఇరుసలగుండం గ్రామంలో వైసీపీ నాయకుడు కరేటి రామకోటేశ్వరరావు ఆయన సతీమణి ఇరుసలగుండం ఎంపీటీసీ సభ్యురాలు కరేటి నాగలక్ష్మిలా కుమారుడు కరేటి చైతన్య బాబు కోడలు అంజలిల వివాహము శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసిపి ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు మార్కాపురం మాజీఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు అకిదాసరి ఏడు కొండలు, వైసీపీ మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, మాజీ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు చక్కెర వెలుగొండయ్య, కోంద్రు వెంకటేశ్వర్లు, ఎస్కే మీరావలి సర్పంచులు కోట వెంకటరెడ్డి నవి పాలూరు వెంకటేశ్వర్లు ప్రకాష్ ఓబుల్ రెడ్డి కరుణయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

దోమల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ఓల్డ్ టౌన్‌లోని అంకమ్మ చెట్టు వద్ద ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఇంటిపై కప్పులలో ఉన్న వాటర్ ట్యాంకులకు మూతలు ఉండేటట్లు చూడాలని, సెప్టిక్ ట్యాంక్ గ్యాస్ పైపులకు నెట్స్ అమర్చుకోవాలని, పనికిరాని, వాడకుండా ఉన్న వస్తువులను ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని, దోమల నివారణ కొరకు ప్రతి శుక్రవారంను డ్రై డేగా పాటించాలని తెలియచేస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ యన్. సారంగ పాణి, మలేరియా సూపరవైజర్ యం. యల్లయ్య, సి.ఓ. శ్రీలక్ష్మి, వైద్య సిబ్బంది అల్లాబక్షు, పాతిమా, మేరీ, ప్రమీల, ఆశాలు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధిలోని రేపల్లె మండలం, నగరం మండలం రేపల్లె మున్సిపాలిటీలో కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ను అన్ని గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వేగంగా పెరిగే కౌమరదశలో వున్న వారికి ఐరన్ లోపంతో కలిగే అనిమియా సాధారణం అన్నారు. శరీరంలో ఆక్సిజన్ రవాణాకు అవసరమైన హీమోగ్లోబిన్ తయారు చేయటానికి శరీరంలో తగినంత ఐరన్ లేనప్పుడు అనిమియా సంభవిస్తుందన్నారు. అలసట, బలహీనత, పాలిపోయిన ఐరన్ అధికంగా వుండే ఆహారాలు మాంసము, గ్రుడ్లు, ఆకుకూరలు, సిట్రాస్ పండ్లు.పరిశుభ్రత పాటించి నులిపురుగులు మందులు తీసుకోవటం ద్వారా రక్తహీనత నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సుచిత్ర యస్ కె జుబేదా మహిళసంరక్ష కార్యదర్శి.ఆషా కార్యకర్త అంగన్వాడీ కార్యకర్త - శ్రీలత కిషోరి బాలికలు, తల్లుల్లు పాల్గొన్నారు.

సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు అనగా జీలుగా, జనుము రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి టి బాలాజీ గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కనగాల, ఆళ్లవారిపాలెం గ్రామాలలో కౌలు రైతు కార్డుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగ విత్తనాలు అసలు ధర 123 రూపాయలు కాగా ప్రభుత్వం సబ్సిడీపై రూ.61-50 పైసలకు, జనుము విత్తనాలు 109 రూపాయలకు గాను రూ.51-50 పైసలకు రైతులకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు పొలం పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి విత్తనాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దాసరి మాధవి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

జిజి హెచ్ చరిత్రలో మైలు రాయి

- గుండెకు విజయవంతంగా స్టంట్ అమర్చిన వైద్యులు
- పేద గుండెకు భరోసా... విజయవంతంగా స్టంట్ ప్రాసీజర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిజి హెచ్ ఒంగోలు ఇక పేద గుండెకు భరోసా కల్పించే దిశగా అడుగులు పడ్డాయి. గత నెలలో మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా ప్రారంభం అయిన నెల తిగకుండానే స్టంట్ వేసే స్థాయికి చేరుకుంది. లక్షల్లో కర్చు అయ్యే స్టంట్ ఉచితంగా ఒంగోలు జి జి హెచ్ లో సాధ్యం కావడం గర్వకారణమని, ఈ ఘనత సాధించిన కార్డియాలజీ విభాగంలో వైద్యులను, సిబ్బందిని సూపరిండెంట్ డా.ఏడుకొండల రావు అభినందించారు. జి జి హెచ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కరోనరీ యంజియో సూపరిండెంట్ వివరాలను వెల్లడించారు. జి జి హెచ్ లో ఎన్నో అరుదైన చికిత్స లు జరుగుతున్నాయి అని ఆ కోవలో స్టంట్ వెయ్యడం మరో మైలు రాయి అని ఏడుకొండల రావు అన్నారు. చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూఅసెంబ్లీలో ఆటో డ్రైవర్ గా పనచేస్తున్న ప్రసాద్ అనే వ్యక్తి గుండె సంబంధిత జబ్బు అనుమానంతో జి జి హెచ్ కార్డియాలజీ విభాగం ను సంప్రదించారని అతనికి యంజీయో గ్రామ్ చెయ్యగా గుండె కుడి వైపు రక్త నాళాల్లో ఆటంకాలను గుర్తించి వెంటనే స్టంట్ వెయ్యాలని సూచించడం జరిగింది. ప్రసాద్ నిర్ణయం తీసుకోడానికి కొంత సమయం పడుతుంది అని చెప్పిన మరుసటి రోజే ఎమర్జెన్సీ విభాగాల్లో జాయిన్ అయ్యారని , ఈ విజయాన్ని కార్డియాలజీ విభాగానికి తెలపడంతో వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించి కుటుంబ సభ్యుల అనుమతిని తో స్టంట్ అమర్చడం జరిగింది అన్నారు. 1.10 మరియు 2.8 బెలూన్లు, 2.5 28 నంబర్ స్టంట్ వెయ్యడం జరిగింది అని, ప్రస్తుతం టెండర్ ద్వారా సరఫరా అవుతున్న స్టంట్ లు అత్యంత నాణ్యమైన స్టంట్ లు అని, వీటిని చెన్నై విజయ ఆసుపత్రి, ప్రఖ్యాత జయదేవ్ ఆసుపత్రి లో వాడుతున్నారు తెలిపారు. అలాంటి నాణ్యత గల స్టంట్ అమర్చిన ప్రసాద్ ఎంతో ఆరోగ్యంతో వున్నారు అని తెలిపారు. ప్రభుత్వం మా పై వుంచిన ఈ బాధ్యత ను పూర్తి స్థాయిలో నీర్వించిన ఆనందం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఇదే సర్జరీ రెండున్న లక్షల వరకు ప్రయివేటు ఆసుపత్రుల్లో వ్యయం అవుతుంది అన్నారు. పేషంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి సదుపాయాలూ వుంటాయని ఊహించ లేదు అని , విజయవంతంగా స్టంట్ వేసిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా మాధవి లత, డెప్యూటీ డా కిరణ్ కుమార్ తదితరులు వున్నారు.

వాట్సాప్ యాప్ ద్వారా అన్ని రకాల సేవలు అందుబాటులోకి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఈ గవర్నెన్స్ ద్వారా వాట్సాప్ యాప్‌తో ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలు పొందవచ్చని ఎంపీడీవో పి.సునీత అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్య దర్శులతో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వాట్సాప్ యాప్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యవంతు లను చేయాలన్నారు. వారికి అవసరమైన అన్ని రకాల సేవలు వాట్సాప్ యాప్ ద్వారా పొందుటకు అవకాశం ఉందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 161 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఈ సేవలు సాంకేతికంగా, సురక్షితంగా ఉంటాయని, ప్రజల గోప్యత పట్ల అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి దశలో 161 సేవలు, రెండవ దశలో360 రకాల సేవలు అందుబాటులో కి వస్తాయన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో వాట్సాప్ పాలనను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో కల్పన, సీనియర్ అసిస్టెంట్ మాకినేని మురళి, జూనియర్ అసిస్టెంట్ ఆంధ్రియగుంటి, ఏ పీ ఓ టి వెంకటరావు, మేదరమెట్ల రాఘవ, తాతపూడి శాంతి ప్రియ, జాన్ బాషా, జి.జాను తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు గ్రామసభ

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని పందిళ్ళపల్లిలో మండల ఏ.ఓ. కాశీ విశ్వనాథ్ అధ్యక్షతన కె.ఏ.పి. 2025, పి.ఎం.డి.ఎస్ పై అవగాహన ఆర్.ఎస్.కె.లో ప్రకృతి వ్యవసాయ గ్రామసభ జరిగింది.గ్రామసభ లో ప్రకృతి వ్యవసాయ రైతులను శాలువాతో సన్మానించారు. అలాగే ఎం. టి. భారతి పి. ఎం.డి. ఎస్. యొక్క ప్రాముఖ్యతను, ప్రకృతి వ్యవసాయ ఆహార పదార్థాల గురించి వివరించారు.ఈ కార్య క్రమంలో, గ్రామ నాయకులు పల్లప్రోలు శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ మాల్యాద్రి, ఎం.టి. భారతి, వివిఏ చెన్నయ్య, విహెచ్ ఏ రాజేష్, వి.వో. ఏ. లు ఉష, భార్గవి, మహాలక్ష్మి లు, రైతులు,యూనిట్ ఇంచార్జ్ లు అనురాధ, శ్రీనివాసరావు, ఎల్ 3 యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం మహిళా సమాఖ్య పరిధిలో ఉన్న వాడరేవు సిఎంటిసి భవనంలో త్వరలో ప్రారంభం కానున్న శిక్షణా కేంద్రాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం మండల కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బందికి సూచనలు అందించారు. వార్షిక క్రెడిట్ ప్లాన్ సంబంధించి మండలం లోని బుర్లవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్లోరీ గ్రామ సంఘాన్ని సందర్శించారు. గ్రూప్ సభ్యులకు రుణం అందించాలన్నారు. చేనేత వస్త్ర తయారీని గురించి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్ఫ్ బ్యాంకు లింకేజ్ డైరెక్టర్ రమాదేవి, మూర్తి, విన్సెంట్, బ్యాంకు లింకేజీ ఆచారి, ఏరియా కో ఆర్డినేటర్ సుబ్బారావు, చీరాల మండల ఏపీఎం కడెం మధుసూదన్ రావు, వేటపాలెం ఏపీఎం అంజిబాబు, సీసీ బుజ్జి, వివోఏలు, గ్రూపుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంసిద్ధత మేళ విజయవంతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఐటీసీ బంగారు భవిష్యత్తు, ప్రథమ్ సంస్థల సహకారంతో ఈపురుపాలెం ఐసీడీఎస్ సెక్టర్లో సంసిద్ధత మేళాను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐటీసీ గుంటూరు, తెలంగాణ ఫ్యాక్టరీ మేనేజర్లు గౌరీ నాయుడు, జయప్రకాశ్ లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇంట్లో అందుబాటులో ఉండే సాధారణ వస్తువులతోనే పిల్లలకు బోధించ గలమని ప్రత్యక్షంగా ప్రదర్శించడం సంతోషకరం అన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్ఈవో శేషగిరిరావు చెప్పారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వర్షా కాలంలో దోమలు వృద్ధి ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

హత్య కేసులో ఏడుగురికి జీవితఖైదు, జరిమానా

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం వాడరేవు గ్రామంలో 2023 2023 అక్టోబర్ 10వ తేదీన జరిగిన ఎం.సూరిబాబు హత్యకేసులో ముద్దాయిలు పి సింహాద్రి, పి శాంతి, బి డేవిడ్, పి రాజు, పి ఆనంద్, పి సత్తెమ్మ, ఒ మాణిక్యారావులు ఏడుగురికి ఒంగోలు న్యాయస్థానంలో జడ్జి పూర్ణిమ జీవిత ఖైదు, రూ. 2000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. చీరాల రూరల్ ఈపురుపాలెం ఎస్సై ఏ చంద్రశేఖర్ అందించిన వివరాల మేరకు మృతుడి వద్ద పిక్కి సింహాద్రి మూడు లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని తీర్చలేక పోయాడని, ఊరిలో తన భార్యకు మృతుడికి మధ్య అక్రమ సంబంధం ఉన్నదనే అనుమానంతో మృతుడిని అంతమొందించాలని నిర్ణయించుకున్నాడన్నారు. తన కుమార్తెను ఇచ్చి వివాహం చేస్తానని 2023 అక్టోబర్ 10వ తేదీ రాత్రి మృతుడిని తన ఇంటికి భోజనానికి రమ్మని పిలిచి అప్పటికే అక్కడ ఉన్న మిగిలిన ముద్దాయిలతో కలిసి పైపులు, ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేశారని అన్నారు. మృతుడు ఇంటివద్ద లేకపోవడంతో అతని సోదరి, బంధువులను తీసుకుని సింహాద్రి ఇంటికి వెళ్ళగా మృతుడు ఇక్కడ లేడని ముద్దాయిలు వారిని అడ్డగించారు. అయినప్పటికీ లోపలికి వెళ్ళి చూడగా రక్త గాయాలతో మృతుడు కిందపడి ఉండటం చూసి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన అప్పటి సీఐ ఏ మల్లికార్జున రావు దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో కేసు విచారణకు రాగా డిఎస్పీ మొహమ్మద్ మోయిన్ పర్యవేక్షణలో సీఐ శేషగిరిరావు, కోర్టు కానిస్టేబుల్ షేక్ కరిముల్లాలు సాక్ష్యులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా కోర్టులో హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వి రామేశ్వర రెడ్డి వాదనలు వినిపించి సాక్ష్యాధారాలతో నిరూపించారు. దీనితో కేసులో ఉన్న ముద్దాయిలకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ 2000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువడింది. కేసు పరిష్కరించడంలో కృషి చేసిన డీ ఎస్పీ మొహమ్మద్ మోయిన్, సీఐ శేషగిరిరావు, కానిస్టేబుల్ షేక్ కరీముల్లా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వి రామేశ్వరరెడ్డి లను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి అభినందించారు. నేరం చేసిన వారికి న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లు అని ఎస్పీ అన్నారు. ఇటువంటి శిక్షలు పడినప్పుడే నేరస్థులకు భయం ఏర్పడుతుందన్నారు.

హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచాలి

విశాలాంధ్ర - వేటపాలెం : కిశోర బాలికల్లో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచేందుకు ఆకుకూరలు ఎక్కువగా వాడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జపువ్వపల్లి అన్నారు. వేటపాలెం సెక్టార్లోని రామన్నపేటలో గల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. రుతుక్రమంలో వచ్చే సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించుకోవాలని కోరారు. రక్తహీనత తగ్గేందుకు ప్రతిరోజు కోడిగుడ్డు, పాలు, బెల్లంతో చేసినగా వేరు సెనగ చిక్కిలు వాడాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ టాబ్లెట్లు వాడి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ బండారు అంబిక, అంగన్వాడీ కార్యకర్తలు సయ్యద్ నాగూర్ బి, రజిని, ఏఎన్ఎం అరుణ, అపర్ణ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - వేమూరు : మండలంలోని జంపని గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మసీదు నిర్మాణానికి శుక్రవారం ముస్లిం మత పెద్దలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవించే ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో మైనార్టీలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని గుర్తు చేశారు. జంపని గ్రామంలో నిర్మించ తలపెట్టిన మసీదు నిర్మాణం మతసామరస్యానికి దిక్సూచిగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బుజ్జి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ, ముస్లిం మత పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఉన్నారు.

చిన్నపాటి మెలకువలతో 'హైబీపి'కి చెక్

- ఆహార నియమాల మార్పులతో మరింత ఆరోగ్యం
- ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పి.ఆనంద్ యాదవ్

(నేడు ప్రపంచ హైబీపీ అవగాహన దినోత్సవం సందర్భంగా)

విశాలాంధ్ర-ఒంగోలు : హైబీపి ఇది ప్రతి ఒక్కరిలో హైటెన్షన్ పుట్టించే వ్యాధి. అయితే చిన్నపాటి మెలకువలతో, ఆహారపు అలవాట్ల మార్పులతో చెక్ పెట్టవచ్చని ఒంగోలుకు చెందిన ప్రముఖ కార్డియాలజీ వైద్యనిపుణులు డాక్టర్ పి ఆనంద్ యాదవ్ పేర్కొంటున్నారు.ఈనెల 17వ తేదీన ప్రపంచ హైబీపీ దేని పురస్కరించుకుని డాక్టర్ పి ఆనంద్ యాదవ్ హైబీపీ పై ప్రజలలో అవగాహన కలిగించేందుకు విశాలాంధ్రతో మాట్లాడారు. ఆ వివరాలను డాక్టర్ మాటలలోనే...

దేశంలో ముప్పై శాతం జనాభా అధిక రక్తపోటుతో బాధ పడుతున్నారు. అధిక రక్తపోటు ఉన్నవారిలో దాదాపు సగం మంది ప్రజలకు తమకు అధిక రక్తపోటు ఉన్నట్టు తెలియదు. తెలిసిన వారిలో దాదాపు సగం మంది ప్రజలకు చికిత్స సరిపడా తీసుకోక పోవడం వల్ల అది అదుపులోకి రావడం లేదు.గుండె సంబంధిత సమస్యలకు గల ముఖ్య కారణాల్లో అధిక రక్తపోటు కూడా ఒకటి. కొన్ని సంవత్సరాల క్రితం అధిక రక్తపోటు లాంటి దీర్ఘకాలిక జబ్బులు.. సగటున అరవై ఏళ్ల వయసులో కనిపించేవి. ఈ మధ్య మాత్రం అవి ఒక దశాబ్ద కాలం ముందే, అంటే సుమారు యాభై ఏళ్ల వయసు నుంచే అధికంగా కనిపిస్తున్నాయి.సాధారణ రక్తపోటు 120/80. అయితే, 140/90 కన్నా ఎక్కువ రక్తపోటు ఉన్నప్పుడు, మూడు వేరు వేరు సందర్భాలలో పరీక్ష చేసి, రక్తపోటు ఉన్నట్టు నిర్ధారించి మందులు ప్రారంభిస్తారు. 120/80 నుండి 140/90 మధ్యలో రక్తపోటు ఉన్నట్టయితే, జీవన శైలి, ఆహారపు అలవాట్లలో మార్పులతో తరచూ పరీక్ష చేసుకుంటూ ఉండాలి

రక్త పోటు పరీక్ష చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

బిపి చెక్ చేయించుకునేందుకు వెళ్లే ఒక గంటకు ముందు ధూమపానం లేదా వ్యాయామం చేసి ఉండకూడదు, కాఫీ కూడా తాగకూడదు.కనీసం పది నిమిషాలు ప్రశాంతంగా కూర్చున్నాక పరీక్ష చేయాలి.పరీక్ష చేసే సమయంలో బీపీ చూసే మెషీన్ ఆ వ్యక్తి గుండె ఎత్తులో ఉండాలి.ఆ వ్యక్తి పాదాలు పూర్తిగా నేల మీద ఉండాలి. వెనక ఆసరా ఉండాలి. చెయ్యి ఎక్కడైనా ఆసరాతో పెట్టి ఉండాలి. బీపీ చూసే సమయంలో కదలకుండా, మాట్లాడకుండా ఉండాలి.

వైట్ కోట్ హైపర్‌టెన్షన్ అంటే...

కొన్ని సందర్భాలలో కేవలం ఆసుపత్రిలో మాత్రమే బీపీ అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉంటుంది. దాన్ని వైట్ కోట్ హైపర్‌టెన్షన్ అంటారు. అలాంటి అనుమానం ఉన్నప్పుడు, ఇంట్లో ఆ వ్యక్తిని స్వయంగా లేక కుటుంబ సభ్యుల ద్వారా బీపీ పరీక్ష చేసుకొమ్మని చెప్పాలి.అధిక రక్త పోటు **ముఖ్యంగా రెండు రకాలు.**

ప్రైమరీ - జన్యు పరంగా మధ్య వయసు వచ్చిన వారికి ఇది కలగవచ్చు.సెకండరీ - ఏవైనా ఇతర సమస్యల వల్ల అధిక రక్త పోటు రావడం. ఇందులో సాధారణంగా కనిపించే కారణాలు థైరాయిడ్ అధికంగా, లేక తక్కువగా ఉన్న వారికి,అధిక రక్తపోటు వల్ల మూత్ర పిండాలు పాడవడం సాధారణంగా చూస్తుంటాం. అయితే ఏ కారణంగా అయినా, దీర్ఘకాలికంగా మూత్ర పిండాల సమస్య ఉన్నా.. వారికి అధిక రక్తపోటు ఉంటుంది.మూత్రపిండాల వద్ద ఉండే, అడ్రినల్ గ్రంథులలో పెరిగే ఒక కణితి వల్ల,గుండె నుండి రక్తం తీసుకువెళ్లే ప్రధాన రక్త నాళం కుంచించుకు పోవడం,మూత్ర పిండాలకు రక్తాన్ని తీసుకుపోయే రక్తనాళాలలో సమస్య, లేక కొన్ని ఇతర రక్త నాళాల సమస్యల వల్ల అధిక రక్తపోటు కలుగవచ్చు.అధిక బరువు వల్ల, ముఖ్యంగా నిద్రలో సరిగ్గా ఊపిరి అందకపోవడం వల్ల,కొన్ని మందుల వల్ల కూడా అధిక రక్తపోటు కలుగవచ్చు.

చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలో ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి స్థానిక ఆర్టీసి బస్టాండు సమీపంలో ఉన్న వెంకటేశ్వరనగర్లో నివాసముండే వృద్ధురాలు బండి రమణమ్మను బెదిరించి బంగారు ఆభరణాలను దొంగతనం చేసిన కేసుల్లో ముగ్గురు నిందితులను శుక్రవారం అరెస్టుచేసినట్లు డియస్పి డాక్టర్ యు నాగరాజు తెలిపారు. స్థానిక డియస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో వివరాలు వెల్లడించారు. ఆర్టీసి బస్టాండు సమీపంలోని వెంకటేశ్వరనగర్లో 82 సంవత్సరాల వృద్ధురాలు బండి రమణమ్మ తన ఇంట్లో నివాసముంటోంది. ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి ఆమె నిద్రిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి వచ్చి నిద్రిస్తున్న రమణమ్మ నోరును గట్టిగా మూసి, గుండెలపై ముఖంపై కొట్టి, మెడలో ఉన్న బంగారు చైను, 4 బంగారు గాజులను తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతామని బెదిరించారు. కాసేపటి తరువాత ఆమె తేరుకుని చూడగా మంచం చుట్టూ కారంపొడి చల్లి ఉన్నట్లు గుర్తించారు. పక్కింటివారి ద్వారా దగ్గరలో ఉన్న కొడుకును పిలిపించుకుని ఒక ప్రైవేటు వైద్యశాలలో చేరి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుచేశారు. దీనితో పట్టణ ఎస్సై సైదుబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఎస్పి నేతృత్వంలో దర్యాప్తు :-

ఈ రాబరీ కేసును వెంటనే ఛేదించాలని ఎస్పి దామోదర్ ఆదేశిస్తూ స్వీయ పర్యవేక్షణలో డియస్పి నాగరాజు, సీఐ సుబ్బారావుతోపాటు ముగ్గురు ఎస్సైలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజీ, టెక్నాలజీ, వేలిముద్రల సేకరణ ద్వారా నిందితుల గుర్తింపుకు వేట ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈనెల 16వ తేదీ పట్టణ శివార్లలోని ఎన్ఎస్565 హైవేరోడ్డు నుంచి డ్రైవర్స్ కాలనీకి వెళ్లే మట్టిరోడ్డు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకోని స్టేషన్కు తరలించి విచారణ చేపట్టారు. తాము ఈనెల 14వ తేదీన బండి రమణమ్మను బెదిరించి బంగారు ఆభరణాలను అపహరించి తామేనని, ఆర్థిక ఇబ్బందులతో ఈ పనిచేశామని చెప్పారు. ఆ ముగ్గురిని బండి రమణమ్మ వీధిలో ఉండే కురుకుందుల మల్లిఖార్జున, కురుకుందుల అలియాస్ కర్పూరపు వసుంధర, దండేబోయిన కాశీనాథ్ లుగా పోలీసులు గుర్తించి విచారణ చేపట్టి దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు.

దొంగతనం ఇలా :

ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కురుకుందు మల్లిఖర్జున, వసుంధర తదితరులు డబ్బుకోసం పథకం ప్రకారం దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా అదే వీధిలో వృద్ధురాలైన రమణమ్మ ఒంటిపై బంగారు నగలతో రోజూ వాకింగ్ చేయడాన్ని గమనించారు. పథకం ప్రకారం ఈనెల 13వ తేదీ రాత్రి అదే వీధిలో ఉండే దండేబోయిన కాశీనాథ్ సాయంతో ఆ బజారులో ఉన్న సీసీకెమెరాను పైకినెట్టారు. భార్యా భర్తలు ఇద్దరూ అర్ధరాత్రి 1.30 సమయంలో రమణమ్మ ఇంటి తలుపుతట్టి ఆమె నోరును గట్టిగా మూసి ఆమెపై దాడిచేసి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దోచుకుపోయినట్లు డియస్పి తెలిపారు.

ఎస్పి ప్రత్యేక అభినందన

48 గంటల్లో కేసును చేధించిన డియస్పి నాగరాజు, సీఐ పి సుబ్బారావు, పట్టణ పోలీసుస్టేషన్ ఎస్సైలు ఎం సైదుబాబు, డాక్టర్ రాజామోహన్రావు, రూరల్ ఎస్సై అంకమారావు, సిబ్బంది అరుణగిరి, వెంకటేశ్వర్లు, కోటి నాయక్, షరీఫ్, కిశోర్లను ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. వీరికి రివార్డులను డియస్పి నాగరాజు అందించారు.

ఈదురు గాలులకు విరిగి పడిన ధ్వజస్తంభం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని అడవులదీవి గ్రామంలో గల శ్రీ భ్రమరాంబా సహిత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ముందు ఉన్న ధ్వజస్తంభం విరిగి పడిపోయింది. శుక్రవారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు వీయటంతో ధ్వజస్తంభం పూర్తిగా నేలవాలింది. దీంతో విరిగిపోయిన ధ్వజస్తంభాన్ని దేవదాయ అధికారులు పరిశీలించారు.

లారీ ఢీకొని మహిళ మృతి

కుమార్తెకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కొల్లూరు : లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన కొల్లూరు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది స్థానికులు బంధువులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు రేపల్లె నుండి తెనాలి రోడ్డులో ఆలపాటి నగరంకు చెందిన తల్లి కుమార్తె ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ వెనుక నుండి ఢీకొనడంతో మునలపాడు చెరువు వద్ద

ఇంటూరి రూప 37 అక్కడికక్కడే మృతి చెందింది వెనుక ఉన్న కూతురు సుభాషిణికి తీవ్ర గాయాలు అవటంతో 108 అంబులెన్స్ లో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆలపాటి నగరవాసులు బంధువులు రూపామృత దేహంతో తమకు న్యాయం చేయాలని రోడ్డుపై టెంటు వేసి బైఠాయించారు ఈ ప్రమాదం వల్ల రేపల్లె తెనాలి రహదారి ట్రాఫిక్ అంతరాయం కలిగింది పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

అమ్మవారి విగ్రహంపై మంటపం

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎన్ ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్, పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో హైస్కూల్ గ్రౌండ్ లో ఉన్న చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అమ్మవారి విగ్రహం పైన రూ.90,000 ఖర్చుతో మండపం నిర్మించి, అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం కావడంతో ముఖ్య అతిథులుగా విచ్చేసిన బండారుపల్లి హేమంత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొతవరపు జనార్ధన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. బేల్దారి మేస్త్రి కి నూతన వస్త్రములు బహుకరించారు. పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, దోగుపర్తి వెంకట సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, సర్విశెట్టి సుబ్బరామయ్య, శీరాం రమేష్, వాకింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదం పరిష్కారం

విశాలాంధ్ర - జె.పంగులూరు : విశ్రాంత తహసీల్దార్ వెంకటసుధాకర్ భార్య సర్వాణికి జె పంగులూరు మండలం చందలూరు గ్రామంలో ఉన్న భూమికి సంబంధించిన వివాదను మండల తహసీల్దార్ పోపూరి సింగరావు శుక్రవారం ఇరు వర్గాలవారిని పిలిపించి పరిష్కరించడం జరిగినది. విశ్రాంత తాసిల్దార్ సుధాకర్ భార్య సూధనగుంట శార్వాణి పేరుమీద 5 ఎకరాల 48 సెంట్ల భూమి జె పంగులూరు మండలం చందలూరు గ్రామ 3 ఎల్ పిఎమ్ సర్వేనెంబర్లు 744, 748, 763 లలో ఉండగా ఆ భూమి చుట్టుపక్కల హద్దులవారు గట్లను జరపగా అది భూ వివాదానికి దారితీసింది. ఈ విషయంపై మండల తహసీల్దార్ పి సింగరావు కు ఫిర్యాదు అందగా భూమి హద్దుదారులైన మాగులూరి గోపాలకృష్ణ మూర్తి, మాగులూరి రుద్రమ్మ, పుల్లెల కృష్ణకుమారి, పంతంగి నారాయణ లను అర్జీదారు సుధానగుంట శార్వాణి ని భూమి వద్దకు పిలిచి మండల సర్వేయర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్కు 95 అర్జీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపించి త్వరగతిన పరిష్కరిస్తామని అన్నారు. 95 అర్జీలు రాగా పెన్షన్కు 20 అర్జీలు, ఇళ్ల స్థలాలకు 60 అర్జీలు, ఇతర సమస్యలపై 15 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ కొతరపు జనార్దన్ రావు, గంజి పురుషోత్తం, అంగిరేకుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్కి సన్మానం

విశాలాంధ్ర - వెలిగండ్ల: ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్గా ఎన్నిక కాబడిన శ్యామల కాశిరెడ్డిని శుక్రవారం ఆయన స్వగృహం వెదుళ్ళ చెరువు నందు ప్రత్యేకంగా రాళ్లపల్లి పూలికుంట్ల గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ, చిన్న బజారు, అహమద్ నగర్, 1వ లైను డోర్.నెం.18-5-39 కాపురస్తులు, మహమ్మద్ బాషా గారి కుమారుడు షేక్ దావూద్ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు పేరిట గుంటూరు నల్లపాడు సబ్ రిజిష్టర్ వారి కార్యాలయంలో విక్రయ దస్తావేజు నెం.4540/2022రుగా రిజిష్టరు కాబడిన దస్తావేజు తాలూక ఆస్తికి చెందిన దస్తావేజుకాపీ మరియు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు నెం.869/1987 & 5224/1977 యస్.ఆర్.ఓ.గుంటూరులో రిజిష్టరుకాబడిన దస్తావేజులనుతీసుకొని ది.11-05-2025 ప్రకాశంజిల్లా, సంత నూతలపాడు గ్రామంలోని నాక్లయింటు స్నేహితునికి చూపించ డానికి సంతనూతలపాడు బస్స్టాండ్ సెంటర్ వద్ద జిరాక్స్ తీసుకొని సదరు కాపీలను తన స్నేహితునికి చూపించి తిరిగి బస్సు ఎక్కు క్రమంలో చూసుకొనగా సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు నెం.869/1987 & 5224/1977 కనిపించలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని తెచ్చిఇవ్వగలరు. అట్లుగాక సదరు దస్తావేజులను ఎవరైనా దుర్వినియోగ పరచిన యెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

మంత్రి సాయిప్రవీణ్ కుమార్, అడ్వకేట్
మంత్రివారి వీధి, గుంటూరు. సెల్: 8019787611

గ్రామ పంచాయితీ కార్యాలయం - బేస్తవారిపేట

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.09/2025 తేది : 14-05-2025

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బేస్తవారిపేట గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెలిపిన ప్రజారోగ్య సామానులు, మరియు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు, కొబ్బ రి నూనె, సబ్బు లు, రక్షిత మంచినీటి సరఫరా పథకం విడి సామానులు **2025-2026** సంవత్స రమునకు సరఫరా చేయుటకు మరియు **01-07-2025 నుండి 30-06-2026 వరకు** అనగా ఒక సంవత్స ర కాలమునకు ఈ దిగువ తెలిపిన పోస్టులలో టెండరు పద్ధతిపై పని చేయుటకు సీల్డు వేసిన టెండర్లను **తేది. 22-05-2025న ఉదయము 11.00 గంటల నుండి మధ్యా హ్న ం 3.00 గంటల వరకు** బేస్తవారిపేట గ్రామపంచాయితీ కార్యా లయము వద్ద ఈదిగువ సంతకం దారునిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీ కరించబడి అదే రోజు **సాయంత్రము 4.00 గంటలకు** హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా టెండర్లలో పాల్గొన వచ్చు ను, సకాలములో రాని టెండర్లను మరియు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదు జతపరచని టెండర్లను తిరస్క రించబడును. టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దు పరుచుటకు గాని పంచాయితీ కార్య దర్శి గార్కి అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చు ను.

వ.నెం.	టెండరు వివరములు	కాలము	కావ్వలసిన సంఖ్య	చెల్లించవల్లసిన ధరావత్తు
1	2025-2026 వ సం"నకు ప్రజారోగ్య సామానులు సరఫరాచేయుట.	2025-2026 సం"	_	రూ 2,000.00
2	2025-2026 సం"నకు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు, కొబ్బ రినూనె, సబ్బు లు సరఫరాచేయుట.	2025-2026 సం"	_	రూ 2,000.00
3	2025-2026 సం నకు రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వ హణ కొరకు విడి సామానులు సరఫరా చేయుట.	2025-2026 సం""	_	రూ 2,000.00
4	టెండరు పద్ధతిపై పారిశుధ్య పనివారలను (స్వీ పర్లు) -24 మంది పనిచేయుటకు.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	24 మంది	రూ 200./- ఒక్కొ రికి
5	టెండరు పద్ధతిపై శానిటరీ మేస్త్రీ -01 పనిచేయుటకు చేయుట.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1 రు	రూ 200./- ఒక్కొ రికి
6	టెండరు పద్ధతిపై ట్రాక్టరు డ్రైవర్లు – 02 మరియు చెత్త ఆటో డ్రైవర్ – 01 గా (లైసెన్సు ఉన్న వారు మాత్రమే) పనిచేయుటకు.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	3 రు	రూ 200./- ఒక్కొ రికి
7	టెండరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వ హణకు టర్న్ కాక్స్ గా – 07 గురు పనిచేయుటకు.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	7 గురు	రూ 200./- ఒక్కొ రికి
8	టెండరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వ హణకు టర్న్ కాక్ (కం) ఫిట్టర్ - 01 పని చేయుటకు.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1 రు	రూ 200./- ఒక్కొ రికి
9	టెండరు పద్ధతిపై పనిచేయుటకు ఎలక్ట్రీషియన్లు - 02 పని చేయుటకు.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	ఇద్దరు	రూ 200./- ఒక్కొ రికి
10	టెండరు పద్ధతిపై పనిచేయుటకు కంప్యూ టర్ ఆపరేటర్ (టెక్ని కల్ క్వా లిఫై గలవారిని) - 01 పని చేయుటకు.	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1 రు	రూ 200./- ఒక్కొ రికి

గమనిక :- 1. గ్రామపంచాయితీ లో సాధారణ నిధులు పుష్క లముగా ఉన్న ప్పు డు మాత్రమే బిల్లులు చెల్లించబడును.
2. టెండరు దారుని సేవలు సంతృప్తికరముగా లేనియెడల వారి టెండరును రద్దు చేయబడును.

సం/- పి. రామకృష్ణారెడ్డి,
పంచాయతీ కార్యదర్శి, గ్రేడ్-1
గ్రామపంచాయతీ- బేస్తవారిపేట

పిడుగుపాటుకు విద్యుత్ ఇన్సులేటర్ల ధ్వంసం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం శుక్రవారం తెల్లవారుజామున కురిసింది. ఈ మెరుపులు దాటికి సంతమాగులూరు-యడవల్లి మార్గంలోని 33 కేవీ విద్యుత్ లైన్‌కు ఉన్న ఇన్సులేటర్లు పిడుగుపాటుకు గురై కాలిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న సంతమాగులూరు మండలం విద్యుత్ శాఖ ఏఈ దీపక్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న ఇన్సులేటర్లు కాలిపోయి ఉండటం గుర్తించామని తెలిపారు. వెంటనే మరమ్మతులకు సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ శాఖకు సుమారు రూ. 80వేల వరకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.

17న జానపద కళా పీఠం రజతోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : జానపద కళా పీఠం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 17న ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు స్మారక కళావేదిక బంగ్లా రోడ్డు అద్దంకి నందు జానపద కళా పీఠం రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు విశ్రాంత ఆర్జెడి దేవపాలన శుక్రవారం తెలిపారు. వేడుకలకు ప్రముఖ యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. బౌద్ధం జానపదం అంశాలపై సెమినార్లు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం పట్టణంలో ర్యాలీ సాంప్రదాయ నాట్యాలు డప్పు విన్యాసాలు ఉంటాయన్నారు. కళాకారులు సాహితీవేత్తలు పట్టణ ప్రజలు వేడుకలు హాజరై జానపద కళా పీఠం రజతోత్సవాలను జయప్రదం చేయాలన్నారు.

19న ప్రసన్నాంజనేయ స్వామి మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 19న సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి రాతి ముఖ మండప మహా కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తిమ్మనాయుడు తెలిపారు. కుంబాభిషేకం రోజున ఉదయం ఐదు గంటలకు 1700 మంది మహిళలు అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ నది జలాలతో సింగరకొండ వరకు కలశ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుంబాభిషేకానికి శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతీయ స్వామి హాజరవుతున్నట్లు ఈవో తెలిపారు. కుంభాభిషేకానికి వచ్చు భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు వేమూరులో స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గ కేంద్రం వేమూరులో శనివారం స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించబడుతుందని తాసిల్దారు సుశీల తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధ్యక్షతన జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృత్తికా శుక్ల,జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఆర్డీవో రామలక్ష్మి ఇతర జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

విజన్ ప్లాన్ తయారీకి అధికారులు సహకరించాలి

విశాలాంధ్ర - పర్చూరు : స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ తయారీకి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి డ్వామా పిడి ఏ.విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మండల స్థాయి, జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేశారని తెలిపారు. నియోజకవర్గం స్థాయి విజన్ ప్లాన్ రాబోయే ఐదు సంవత్సరాలకు తయారు చేయాలని చెప్పారు. విజన్ ప్లాన్ తయారు చేసే ముందు స్థానిక వనరులు, సామాజిక అంశాలు, ప్రజా అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పారు. నియోజకవర్గ విజన్ ప్లాన్ కమిటీ చైర్మన్గా ఎమ్మెల్యే ఉంటారని చెప్పారు. ప్లాన్ తయారికి నియోజకవర్గ కేంద్రంలో ఐదుగురు ప్రత్యేక ఉద్యోగులను నియమించినట్లు తెలిపారు. వారికి సరైన డేటాను అందజేయాలని కోరారు. గ్రామస్థాయి ప్లాన్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ విజన్ ప్లాన్‌లో 9 చాప్టర్లు ఉంటాయని తెలిపారు. నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత నియోజకవర్గ కావడంతో వ్యవసాయానికి 65శాతం ప్రాధాన్యత కల్పిస్తారని, సర్వీస్ సెంటర్ కు 23 శాతం. ఇండస్ట్రియల్ సెక్టార్ కు 12 శాతం. ప్రాధాన్యత కల్పిస్తూ విజన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పారు. స్థానిక శాసనసభ్యులు సూచనలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ ఉండాలని తెలిపారు.

గుర్తింపు కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలకు అర్హులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : కౌలురైతులు అందరూ గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, అవి ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ సంతమాగులూరు మండల అధికారిణి ఆర్.లావణ్య తెలిపారు. శుక్రవారం సజ్జాపురం, కొప్పరం గ్రామ సచివాలయాల్లో గుర్తింపుకార్డుల జారీపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ... కౌలురైతులు ఈ గుర్తింపు కార్డులు పొందడం వలన వారు పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలకు అమ్ముకునే సౌలభ్యం ఉంటుందన్నారు. అదేవిధంగా సాగు చేసిన పంటలకు బీమా సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో భూ హక్కుదారులకూ వర్తిస్తుందని తెలిపారు. ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. ఈ రెండు గ్రామాల్లో ఉన్న అర్హులైన కౌలురైతులు తగిన ధ్రువపత్రాల నకళ్లతో వీఆర్వోలకుగాని, రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకులకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వీఆర్వో భిక్షాలు, ఏఈవోలు నాగయ్య, నాగవర్ధన్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే బదిలీలలో ప్రతీ పాఠశాలలో రోల్‌తో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని వై యస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు బొజ్జా సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మెర్జింగ్ పేరుతో 3,4,5 తరగతులను మోడల్ పాఠశాలలో విలీనం చేయటం వలన ఆ పాఠశాలలో విద్యార్థుల రోలు తగ్గి, ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు రేషనలైజేషన్ కి గురి కావాల్సి వస్తుందని, 2021 తర్వాత బదిలీ కాబడి ప్రస్తుతం రేషనలైజేషన్ కి గురి అయిన ఉపాధ్యాయులకు పాత స్టేషన్ పాయింట్స్ రేషనలైజేషన్ పాయింట్స్ ఇచ్చి వారికి న్యాయం చేయాలని కోరారు.ఉన్నత పాఠశాలలో 1:30 ప్రకారం సబ్జెక్ట్ ఉపాధ్యాయులను కేటాయించాలని సమాంతర మీడియం లు కేటాయించాలని, మోడల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ లు ఇచ్చి నియమించాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలని కోరారు.

అద్దంకిలో అకాల వర్షం

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలో శుక్రవారం ఉదయం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. గుండ్లకమ్మ బ్రిడ్జిపై వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. బ్రిడ్జిపై గుంతలు ఉండడంతో గుంతలలో వర్షపు నీరు చేరి వాహనదారులకు గుంతలు కనిపించక ఇబ్బందులు పడ్డారు. వడగాలులు ఎండలకు ఇబ్బందులు పడ్డ ప్రజలు వర్షానికి ఉపశమనం పొందారు.

ఆపరేషన్ సింధూర్‌పై శ్వేత పత్రం విడుదల చేయాలి

కొండెపి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-ఒంగోలు : ఏమి సాధించారని ఆపరేషన్ సింధూర్ ను మోదీ నిలిపివేశారో, దేశ ప్రజలు పండుగలు ఎందుకు జరుపుకోవాలో సమాధానం చెప్పాలని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం ట్రంప్ చెప్పారనే సాకుతో యుద్ధం నిలిపివేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్‌లో ఎంతమంది భారతీయ సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారో మోడీకి తెలుసా అని ఎద్దేవా చేశారు. మృతి చెందిన ఒక్క భారతీయ సైనికుడికి మోడీ నివాళులు అర్పించిన దాఖలాలు లేవని,ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.నాటి ప్రధాని ఇందిరాగాంధీ కి ఉన్న తెగువ మోడీ లో లేదని విమర్శించారు. ఉగ్రవాదుల పేరుతో జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో ఎంతమంది పాకిస్తానీ ఉగ్రవాదులను హతమార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ట్రంపు చెప్పారనే పేరుతో యుద్ధం ముగించడం సబబు కాదని అన్నారు.మనం స్వతంత్ర భారత దేశంలో బతుకుతున్నామా లేక అమెరికా తొత్తుల లాగా వ్యవహరిస్తున్నామా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎందుకు పండగలు విజయోత్సవ ర్యాలీలు ఎందుకు జరుపుకోవాలో సమాధానం చెప్పాలన్నారు. ఆపరేషన్ సింధూర్ పై పెట్టిన ఖర్చు, వినియోగించిన ఆయుధాలు, మృతిచెందిన సైనికులు, హతమార్చిన ఉగ్రవాదుల సంఖ్యపై శ్వేత పత్రం విడుదల చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.